శ్రీమతి కస్తూరిబా గాంధీ జాతీయ స్మారకనిధి
మహోత్సవం
శ్రీమతి యస్. సి. వసంతకోకిలం
పార్టీవారి గొప్ప సంగీతసభ
మెట్రో మేకేస్ హాలులో, అక్కిమియన్ కోటి, మద్రాసు.
9-9-44 శనివారం సా॥ 6 గం॥ లకు
టికెట్లు: రు 50. 25. 10. 5. 2. శనివారం 12 గంటలనుండి హాలువద్ద అమ్మబడును.
మద్రాసు ఆంధ్రజిల్లా సంఘంవారి ఆధ్వర్యంక్రింద.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 9-9-1944 No. 130

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

చర్చిల్-రూజ్‌వెల్ట్ సమావేశం రాజప్రతినిధి కాహ్వానం?

ఇండియా సమస్యపై చర్చ జరుగవచ్చు



లండన్, సెప్టెంబరు 6: హిట్లరు సేనలు దేశకతుగా లొంగిపోయిన తరువాత జర్మనీని పరిపాలించు సమస్య రాబోవుచున్నట్లు రూజ్‌వెల్టు సమావేశ కార్యక్రమమునందు ప్రధానస్థానము నాక్రమించుచున్నది. ఈ సమావేశమునకు యేర్పాట్లు గతవారము పూర్తియయ్యెను. సమావేశము కనడాలో జరుగవచ్చును. ఈ సమస్యను చర్చించుపట్టున సోవియటువారి భావములను జాగ్రత్తగా విచారింపవలసియుండును. జర్మనీ లొంగిపోయిన తరువాత జపానును సాధ్యమైనంత త్వరలో యెట్లు ఓడింపవలెనను విషయము తరువాతదిగా నుండును.

పసిఫికునున యుద్ధము చాల త్వరలో సమాప్తమగునని భావింపబడుచుండుటచే జర్మనీ పాలనకు సంబంధించిన ప్లానులను నిరాలస్యముగా పూర్తిచేయవలసియున్నది.

ఆంతరంగిక కారణములకుగాను, దూరప్రాచ్యమున యుద్ధము చురుకుగా కొనసాగింపవలెనని రూజ్‌వెల్టు ఒత్తిడి చేయును. ఆ ప్రాంతమున బ్రిటిషువారు భారీయెత్తున కొనసాగింప దలచుచున్న పోరుకు సంబంధించిన ప్లానులను చర్చిలు బయటపెట్టునని విశ్వసింపబడుచున్నది.

భారతసమస్యపై చర్చ

భారత రాజకీయ ప్రతిష్టంభనమును పరిష్కరించు విషయము గూడ ఈ సమావేశములో చర్చకు వచ్చునని తెలియుచున్నది. ప్రెసిడెంటు రూజ్‌వెల్టుకు ఫిలిప్సుగారుపంపిన నివేదికమూలకంగా భారతరాజకీయసమస్యను వెంటనే పరిష్కరింపవలెనను భావమునకు అమెరికాలో దోహదము కలిగినది. శుభకోరు హాజరు కావలసినదని వైస్రాయి ప్రభువును కోరు అవకాశము లేకపోలేదని లండను నందలి రాజకీయకర్తలువారు తలచుచున్నారు. (ఇ. ప్రె. వి)

గాంధి-జిన్నా సమావేశానికి బొంబాయిలో సన్నాహాలు

బహుచురుకుగా సాగుతున్నాయి

బొంబాయి, సెప్టెంబరు 7: శనివారం నాడు గాంధీ జిన్నాగార్ల సమావేశానికి ఏర్పాట్లు బహుచురుకుగా సాగుతున్నాయి. మలబారు కొండమీదనున్న జిన్నా సాహెబ్ బంగాళాలో (మౌంట్ పెజంట్) ఈ సమావేశం జరుగుతుంది. సమావేశ సమయంలో ప్రశాంత వాతావరణం కల్పించుటకై ఆ బంగళాకు రోడ్డూ, దానితోకలిసి అడ్డుకోట్లూ అన్నీకూడా పోలీసువారు నిగాగా కాపలా కాస్తూ వుంటారు; అజ్ఞమైనవాళ్లూ అక్కడికి చేరకుండా చూస్తూవుంటారు; గాంధీగారి రాకకు హర్షిస్తూ మామూలుగా బొంబాయి ప్రజలుచేసే ప్రదర్శనాలు జరగకుండా చూస్తారు. పత్రికారచయితలు కొక్కరికి మాత్రం ఈ ఆటంకం వర్తించదు. వారిని జిన్నాగారి బంగళా ఆవరణలోపలివరకూ నిరాటంకంగా వెళ్లనిస్తారు. భారత రాజకీయ భవిష్యత్తుకంతా ఆధారభూతమైవున్న ప్రస్తుత చారిత్రక నాటకంలోని ఈ ప్రథమరంగాన్ని ఫిలింతీయుటకు ఫిలిం కంపెనీలవారిని కూడా ఈ ప్రాంతంలో స్వేచ్ఛగా తిరగనిస్తారు. అయితే, వీరిని ఎవరిని వెళ్లనిచ్చినా ఆ బంగళా ఆవరణలోపలివరకే. సమావేశం జరిగే గదిలోపలికి మాత్రం నరమానవుణ్ణి వెళ్లనివ్వరు. సంభాషణల సందర్భంలో కూడా ఫిలిం తీసేందుకు సరుపాయాలు చెయ్యమని ఫిలిం కంపెనీలు పెట్టుకొన్న అర్జీలు బుట్టదాఖలయిపోయినవి.

సంభాషణల విషయం పరమరహస్యంగా ఉంచవలెనని సంకల్పం. ఇద్దరు నాయకులూ పరమోత్సాహంతో సమావేశమవుతారు. మూడోవాడు ఆ గది దాపులకు కూడా వెళ్లడు. అహమహమికతో కొత్త క్రొత్త వార్తలు పోస్తుచేయజూచే పత్రికారచయితలు ఈసంభాషణలు ఒక స్థిరనిర్ణయానికి వచ్చి ఆ పెద్ద లిద్దరూ అధికార పూర్వకమైన ప్రకటనలు చేసేవరకూ చిక్కరు బిక్కరుమని చూస్తూ నీళ్లునములుతూ కూర్చొనియుండవలసిందే. సంభాషణలు జరిగేసమయంలోమధ్యన అనవసరమైన ఊహాగానాలేవీ దయవుంచి చేయవద్దని పత్రికలవారికి ఈలోపుగానే ఒక విజ్ఞప్తి వెలువడేటట్టు వున్నది.

ఈ యిద్దరిమధ్యా అనులుమూలనూ తొలను గురించి ఒక అనకూలమయిన పరిష్కారం కుదిరేసూచనలుగనకకనిపిస్తే, ఇటువంటి సమావేశాలు ఇంకా కొన్నిరోజులపాటు వరుసగా అనేకం జరుగవచ్చునని యిక్కడి ధోరణిని బట్టి తోస్తున్నది. అలాగే గనక జరిగేటట్టయితే ఈ సారి సమావేశం తన యింట్లో జరిగినదికాబట్టి తరువాతిసమావేశాలకు జిన్నాగారు బిర్లా భవనానికే వెళ్లి కాంగ్రెసు అధినేతకు ప్రతిమర్యాద వెల్లడించుకొంటారని కూడా యిక్కడ అనుకొంటున్నారు.

జిన్నాగారు తన అనారోగ్యంనుంచి ఇంచుమించు సంపూర్ణంగా కోలుకొన్నట్లే. గతరాత్రి అసోసియేటెడ్ ప్రెస్సు ప్రతినిధి ఆయనను చూడబోతే ఆయన బహుకులాసాగానే కనిపించారు; శాంతంగా మాట్లాడారు; శుక్రవారంనాటి సమావేశంలో చర్చకు రానున్న సమస్యను గురించి తదేకధ్యానంతో గాఢంగా ఆలోచించుకొంటూ వుండినారు.

పోలీసువారిఏర్పాటులు

బొంబాయి, సెప్టెంబరు 7: గాంధీజిన్నాగార్ల సమావేశం సందర్భాన నగరంలో అల్లరులు ప్రతికూల ప్రదర్శనాలు జరుగకుండుటకై స్థానిక పోలీసువారు, కైవ్వే అధికారులు కాంగ్రెసు నాయకులు తగు చర్యలు పట్టినట్టు గాంచుచున్నారు. గాంధీగారు ప్రయాణముచేయు బండి బొంబాయికి అవల ఒక మైలున్న స్టేషనులో నిలప

2-వ పేజీ చూడుడు

జర్మనీబాహ్యారక్షణశ్రేణిలో గండ్లు

విజృంభణకు మిత్రసేనల సమాయత్తత

మోసిల్లీనదిపైగా అమెరికన్‌దళాల పురోగమనం

లండన్, సెప్టెంబరు 8: జనరల్ ఐసెన్‌హోవర్‌సేనలు నెలదంర ఆకారంలో 225 మైళ్ల నిడివిగల రంగంలో జర్మనీసరిహద్దువైపు విజృంభిస్తున్నవనీ, సీడాన్ అనేప్రధానపట్టణం ఈసేనలకు దగ్గరపడిందనీ "సుప్రీమ్" కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు.

పెట్టపెట్టున విజృంభించి మోసెల్లీనదిని దాటిన అమెరికన్ తృతీయసైన్యం జర్మనీ బాహ్యరక్షణశ్రేణిలోకి చొచ్చుకుపోయి గండ్లు కొట్టగలిగింది. జర్మన్‌సేనలు తమ దేశసరిహద్దులలో తీవ్రప్రతిఘటనను సాగిస్తున్నప్పటికీ, మిత్రసేనలు ఈవిజయాన్ని సాధించగలిగినవి. సీడాన్ పట్టణం, సీడాను దక్షిణంగా 18 మైళ్లలోవున్న బీవిన్‌పట్టణం మిత్రహస్తగత మైనవి. బీవిన్ మాంట్‌మెడీకి వాయవ్యంగా 5 మైళ్లలో ఉంటుంది. మాజినోశ్రేణి అఖరు మాంట్‌మెడీవద్దనే.

మిత్రసేనల కలయిక?

ఉత్తరదక్షిణఫ్రాన్సురంగాల దళాలు

లండన్, సెప్టెంబరు 7: జనరల్ పాటన్ అధ్వర్యకింద పోరాడుచున్న మిత్రసేనలు, దక్షిణఫ్రాన్సులోని అమెరికన్ సప్తమసైన్యం జర్మన్‌సరిహద్దుకు చాలా సమీపంలో కలుసుచున్నవనీ, సరిగా ఏస్థానంలో ఈ కలయిక సంభవించింపేటు బయటపెట్టడానికి అనుమతి లేదనీ, దక్షిణఫ్రాన్సునుంచి వెలువడిన అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్‌వార్త తెలియజేస్తున్నది. చిందరవందరైన 19-వ జర్మన్‌సైన్యం ఈ మిత్రసేనల కత్తెరబోనులో బెల్‌ఫోర్ట్ ప్రాంతాన చిక్కుకుపోయినదని చెప్పబడ్డదనీ.

గండ్ల విస్తరణ

లండన్, సెప్టెంబరు 7: అమెరికన్ తృతీయసైన్యం మోసెల్లీ నదిని గురువారంరాత్రి రెండుచోట్ల దాటింది. ఈ నదిని దాటిన మిత్రసేనలు జర్మనీ బాహ్యారక్షణశ్రేణిలోకి చొచ్చుకుపోగలిగినవి. జర్మన్ రక్షణ శ్రేణిలో గండ్లు పడినవి. ఈ గండ్లు త్వరలో విస్తరించే అవకాశం వున్నది. మిత్రవిమాన కాల్బలదళాలు అద్భుత సహకారంతో పనిచేసి, భయంకరమైన జర్మన్ ప్రతిఘటనను సైతం ఎదుర్కొని ఈ విజయాన్ని సాధించగలిగినవి.

జనరల్ పాటన్ సైన్యానికి సంబంధించిన కవచ, శకటదళాలుకూడా మోసెల్లీ నదిని దాటినవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు.

జర్మన్‌సేనలు ఒకసారి నదిఇవతలి ఒడ్డును నెట్టివేసినప్పటికీ జనరల్ పాటన్ సేనలు పట్టువిడుచకపోరాడి మోసెల్లీనదిపై బ్రిడ్జిహెడ్‌ను ఏర్పాటు చేసుకోగలిగినవి. మిత్రసేనలు మోసెల్లీనదిని దాటడానికి గడచిన 24 గంటలలో రెండుసార్లు యత్నించినవనీ, మొదటియత్నం విఫలమైంది. రెండవయత్నం సులభంగా కొన్ని నిముషాలలోనే జయప్రదమైంది.

జనరల్ పాటన్ సేనలు మోసెల్లీనదిని మెట్జ్—నాన్సీ రంగంలో దాటినవనీ, అమెరికన్ భారీ ఫిరంగులు నాన్సీకి వైరుతి దిశగా ఒక జర్మన్ పాంటన్ దళాన్ని నాశనం చేసినవనీ.

తీవ్రజర్మన్ ప్రతిఘటన

మిత్రసేనలు సీజ్ ఫ్రీడ్ శ్రేణిని సమీపిస్తున్న కొద్దీ జర్మన్ ప్రతిఘటన తీవ్రతరమవుతున్నదని "సుప్రీమ్" కార్యాలయం నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి స్రాస్తున్నాడు.

మ్యూస్‌నదికి తూర్పుగా మిత్రసేనలు జర్మను ప్రతిఘటనను ఎదుర్కోవడం యిదే మొదటిసారి. సీజ్‌ఫ్రీడ్ శ్రేణిద్వారానీ, శ్రేణిని చేరేలోపుగానేగాని, విశేష జర్మను సైనిక బలాన్ని యెదుర్కోవలసి వస్తుందనడానికి అనేక చిహ్నాలు కనిపిస్తున్నవి. నాన్సీ, మెట్జ్ పట్టణాలవద్ద జర్మనులు తీవ్రసంకల్పంతో ప్రతిఘటన సాగిస్తున్నారు.

మ్యూస్‌నదిపైగా

అమెరికన్ ప్రథమసైన్యం మ్యూస్ నదిని వార్లిబిల్లికి ఉత్తరంగా 11 మైళ్లలో

4 వ పేజీ చూడుడు

గవర్నరు డ్యూపే

'శాంతి అంటే భయం'

రూజ్‌వెల్ట్ ప్రభుత్వ విమర్శ

అమెరికా అధ్యక్షస్థానానికి రిపబ్లికన్ అభ్యర్థి ప్రసంగం

ఫిలడల్ఫియా, సెప్టెంబరు 8: 'రూజ్‌వెల్టు ప్రభుత్వానికి శాంతి అంటే భయంగా వుంది' అంటూ అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్‌పక్షం అభ్యర్థి థామస్ డ్యూపేగారు నేడు తమ ఎన్నికప్రచారం సందర్భంలో గావించిన ప్రథమ ప్రసంగంలో చెప్పారు.

"దారుణమైన మరణాలు, విపరీతమైన విధ్వంసనం, అపారమైన అప్పులుపీటితో కూడుకున్న ఈ యుద్ధమే తుక్కురేగిందని రూజ్‌వెల్టు పక్షీయులకు తెలుసును." అని కూడా డ్యూపేగారు అన్నారు.

రూజ్‌వెల్టు ప్రభుత్వం సామ్మసిలిపోయింది అనీ, అంతఃకలహాలతో చిక్కుకుపోయింది అనీ అంటూ, డ్యూపేగారిలా చెప్పారు: "మళ్లా వెనకటి తప్పునే చేయవలసి వస్తుందేమో అని వారు చాలా భయపడుతూ వున్నారు. అందుకే వారు సైన్యంనుంచి మనుష్యులను బయటికి పంపివేయడానికి జంకుతూవున్నారు. నిరుద్యోగసమస్య చిరకాలం మనతో వుండిపోతుందని రూజ్‌వెల్టు ప్రభుత్వం నమ్మకం. జాతి, మత, రంగుల భేదములతో నిమిత్తంలేకనే ప్రతివారికీ పని, అవకాశం వుండాలి. అలా వుంటానికి నీలుంది కూడా."

2 వ పేజీ చూడుడు

3-వ ప్రపంచయుద్ధానికి తయారుచేస్తున్నారు!

అమెరికా రాజకీయపక్షముల లక్ష్యవిమర్శ

కాలియర్స్ పత్రికలో విల్కీగారి వ్యాసధోరణి

న్యూయార్కు, సెప్టెంబరు 7: 'మూడవ ప్రపంచ యుద్ధమునకు బీజములు నాటమానని చక్కజేయుచున్నందులకు' వెండెల్ విల్కీగారు అమెరికాలో రెండు రాజకీయపక్షములను డెమొక్రాటిక్, రిపబ్లికన్ పార్టీలవారిని తీవ్రముగా గరసించుచున్నారు

కాలియర్సు మాగజీనులో 'చికాగోలో భీకత్వము' అను శీర్షికను ఆయన యిట్లు వ్రాయుచున్నాడు. రెండు పార్టీలవారును అసంగతమును, విపరీతమును అగు ఒక సిద్ధాంతమును ప్రతిపాదించుచున్నారు. ఈ సిద్ధాంతము అమెరికనులను కలవర పెట్టుటకును మోసపుచ్చుటకును, వాగ్రీతులు తొలగించుటకును మాత్రము ఉపయోగపడును. మన సర్వాధికారమును త్యజించుకొనకపోయినను ప్రపంచములో శాశ్వతమైన శాంతి యేర్పడునని వాగ్దానము చేయుటయే వీరి విపరీత సిద్ధాంతము. వీరు చెప్పదాని అర్థమిది: మన అధికారములన్నిటిని మనము చెక్కుచెదరకుండ రక్షించుకొనవలెను. కాని ముందుదూకుడు క్రమణలు జరుగకుండచేసి శాంతిని రక్షించు ఒక అంతర్జాతీయ సంస్థలోనికి అన్ని జాతులవారిని తీసికొనిరావలెను' అని.

ఒడంబడిక చేసికొనగోరువారిలో ఒక పక్షమువారు తమ వ్యక్తిగతమగు హక్కును వదలుకొన నిరాకరించినయెడల అసలు ఒడంబడికేయుండదు. ఐనప్పటికి, వ్యక్తిగతములగు అధికారములను వదలుకొనకుండ ఒకఅంతర్జాతీయసంస్థనేర్పరుచువిషయమునగూర్చియు దానిలో పాల్గొనువిషయము గూర్చియు మనము ప్రసంగించుచున్నాము. ఈ విధముగా మనమొక అంతర్జాతీయసంస్థ నేర్పరిచిన యెడల నది శాంతి కాముల సహకారులవారు సమాలోచనకై చేసికొన్న ఒడంబడికగా మాత్రముండును. పేరు వేరైనను, చరిత్రలో గానించుకొనబడిన అనేక ఒడంబడికలకును దానికి యెట్టి భేదమువుండదు. "మానవులలో యుద్ధములు లేకుండచేయు పరమప్రయోజనమునకు గాను మాకు పరంపరానుగతముగా వచ్చుచున్న అధికారములలో ఈకొద్ది అధికారమును త్యజింపవలెనన్నా మా' అని మనము నిష్కపటముగా చెప్పవలసియున్నది. అప్పుడే మనము నిజస్థితులను గుర్తించినవారమగుదుము. ఇతర శాంతికాముల సహకారులవారితోబాటు, అందరి క్షేమమునకై మనము గూడ మన అధికారములలో కొన్నింటిని త్యజించుకొన్నప్పుడే చిన్నజాతుల హక్కులు రక్షింపబడును; అప్పుడే, ముందు యుద్ధములు జరుగకుండ చేయుటకు తప్పనిసరియైన ఆఖరుమార్గంగా యితరజాతులవారి శత్రుత్వములతోబాటు మన పెద్దశత్రుత్వములను ఉపయోగిస్తాము. రాయిటర్

నైతికసహాయమని తోసివేయవీలులేదు

అటువంటిదికూడా మనకు అక్కరకు వచ్చేదే

గార్డియన్‌లో అలెగ్జాండరుగారి ఆశయ ప్రకటన

లండను, సెప్టెంబరు 7: "గాంధీగారు ఈ మధ్య చేసిన సూచనలలో ఆయనయందు మార్పుకలిగిన చిహ్నాలేమీ నాకు కనబడలేదు." అని హారోలస్ అలెగ్జాండరుగారు నేటి 'గార్డియన్' పత్రికలో ఆ పత్రికకు రాజాజీపంపిన లేఖానందర్భాన్ని పురస్కరించుకొని వ్రాశారు. ఆయన ఇంకా ఇలా వ్రాశారు:

"తమట్టుకు తాము యుద్ధప్రయత్నాలకు నైతిక సహాయంకంటె ఎక్కువ సహాయం చేయకపోయినా, భారతదేశము మొత్తము అందులో ముఖ్యంగా కాంగ్రెస్సు, అవి తనవలె శాంతివాదులు కాబట్టి సంపూర్ణ సాయుధ సహాయం తప్పక చేస్తాయనీ, అయితే మిత్రముఖులవారిలో తాము సగౌరవంగా పాల్గొనితదేకంగా కలిసిపోవచ్చునని సంతృప్తి వారికి ముందుగా ఏర్పడవలెననీ గాంధీగారు పెక్కుమార్లు విశదంచేసి వున్నారు. అందుకు తన మరణులు ఒప్పుకొనతీరవలెనన్నారు. మిత్రమండలితో నిండుమనస్సుతో కలిసిపోయి యుద్ధ విజయానికి తోడ్పడడం కాంగ్రెసువారికి విధియని తన సహచరులకు నచ్చజెప్పే ప్రయత్నం తాను చేయవలెనంటే ఈమరణులకు ఒప్పుకోక తప్పదన్నారు. కాంగ్రెసువారు యుద్ధసహాయానికి పూర్తిగా ఒప్పుకొన్నా కూడా తన సొంత సహాయం మాత్రం నైతికంగానే వుండుటంటట క్రియారూపంలో వుండదట. ఏమైనా, ఆనైతికసహాయాన్ని కూడా మనం తీసివేయవీలులేదు. అటువంటి నైతిక సహాయం కూడా మనకు అక్కరకువచ్చేదే కాని పనికిమాలింది కాదు.

గవర్నరు తులాభారం!

తూనీనబంగారు రజతాలు ఆయనే దానం పట్టాడు

లక్నో, సెప్టెంబరు 8: ఆగ్రా పురవాసులు యు. పి గవర్నరు సర్ మారిస్ హేలెటుగారి తులాభారం తూచి ఆయన ఎత్తుబంగారం కట్టలు ఆయనకు బహుమతిగా ఇచ్చారు. ఆయన (11 పౌన్లు 86 తులాలు) రూ 5,26,031-4-0 విలువగల బంగారం బరువు తూగాడు. దానికితోడు యుద్ధనిధికి రూ 220290 కూడా విరాళం పుచ్చుకున్నాడు

ఆల్బర్ట్‌కాల్వపై మిత్రసేనల పురోగమనం

బెల్జియంలో శత్రుసేనల పలాయనం

లండన్, సెప్టెంబరు 8: మిత్రసేనలు బెల్జియంలో నమూర్‌నుంచి ఆఖెనకు 40 మైళ్ల దూరంలోకి పురోగమించినవని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. మాస్నునుంచి ఆఖెనకు పోయేరహదారిపై గా వందలాది జర్మన్ వాహనాలుపలాయనమవుతున్నవని అమెరికన్ సైమానికులు కనిపెట్టారు. ఈ వాహనాలన్నీ మహాప్రవాహం మాదిరిగా జర్మనీలోకి తిరోగమిస్తున్నవి. దాదాపు 500 మొదలు 1000 వరకు శత్రువాహనాలను అమెరికన్ సేనలు అరికట్టగలిగినవి.

నమూర్‌కు దక్షిణభాగంలో జర్మనులు తిరోగమనం సాగిస్తున్నారు. బెల్జియంలో ప్రతిఘటనీయలు సముద్రతీరంపైకి విజృంభిస్తూ విస్తరిస్తున్నవి.

గెంట్ పట్టణం మిత్రసేనమైందని అధికార ప్రకటన. విస్నదిపై వున్న కోర్ట్రే పట్టణంలో ఒక్క జర్మన్ పురుషుడైనా లేడు. బ్రస్సెల్స్ ఆంట్వెర్ప్‌ల ప్రాంతాలలో శత్రునిశ్శేష కార్యక్రమం సాగిపోతున్నది.

నమూర్‌నదిని తూర్పు ఒడ్డునకూడా అమెరికనులు పోరాటం సాగిస్తున్నారు.

బ్రస్సెల్స్‌కు ఆగ్నేయంగా వున్న వేవ్రీపట్టణం మిత్రపక్షమైంది.

అమెరికన్ ప్రథమ సైన్య అగ్రదళాలు లోబెయిన్—నమూర్ రహదారిపై వున్న జాడొయినీ అనే పట్టణాన్ని పట్టుకున్నవి. అంటే మిత్రసేనలు ఛార్లిరాయిని దాటి 28 మైళ్ల పురోగమించిన మన్నమాట.

ఈశాన్యబెల్జియంలో అమెరికన్ సేనలు డచ్చివారు ఆవలగావున్న ఆర్బర్ట్ కాల్వను చేరినవనీ, ఈ కాల్వ జర్మనీ సరిహద్దుకు 25 మైళ్లలోనూ లీలోన్‌కు 60 మైళ్లు తక్కువగానూ వున్నదనీ జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది.

మ్యూసునదినిదాటినమిత్రసేనలు సీమాయినకు ఒడ్డునవున్న ఫిలేట్టణాన్ని చేరినవి మరికొన్ని మిత్రఅశ్రదళాలు సీడాన్‌కు ఆగ్నేయంగా 10 మైళ్లలోవున్న దూంచెరీ పట్టణాన్ని చేరినవి.

జనరల్ డెంప్సీ సేనలు ఆల్బర్టుకాల్వను చేరినట్లు బ్రస్సెల్స్ రేడియో ప్రకటిస్తున్నది. లోనలునకు ఈశాన్యంగా 30 మైళ్లలో ఈ కాల్వను మిత్రసేనలు చేరగలిగినవి. బెల్జియములో మిత్రసేనలను అరికట్టడానికి జర్మనులు హాలెండు నుంచి అదనపు బలాలను తెచ్చారని తెలుస్తున్నది. డెంప్సీ సేనలలో మరికొన్ని హాలెండు సరిహద్దును సమీపిస్తున్నవి.

మాడ్రిడ్, సెప్టెంబరు 7: స్పెయినులోని జర్మను రాయబారి, హిట్లరువద్ద నుంచి వచ్చిన ఆజ్ఞలు లేఖలను చూచుకొని, స్పెయినుకు సయములేని వెళ్లారు.

ఆంధ్రనాటక కెంపనీ ఫ్రమండ్ సర్కిస్.
ప్యాక్టరి మధురరోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129.పెద్దబజారు తిరుచినాపల్లి.
శ్రీ రాజా క్వాలిటి వజ్రములు
అన్నివూళ్లలో సరాయివ్యాపారులవద్ద దొరకును

నాజీనాయకులకు శరణాలయం

స్పెయిన్ రాజధానీనగరంలో ఏర్పాటవుతున్నదా?

హిట్లర్ ప్రస్తుతఉనికినిగురించి సందేహాలు

లండన్, సెప్టెంబరు 4: హిట్లర్, ఆయన అనుయాయులు కొందరూ మాడ్రిడ్‌లో తలదాచుకుంటారని వదంతులు ప్రబలంగా వున్నాయని అంకారారేడియో తెలిపిందని డెయిలీఎక్స్‌ప్రెస్ పత్రిక ఒకవార్తను ప్రకటించింది.

ఈపత్రిక వాషింగ్టన్ వలేఖరి మరికొన్ని వివరాలను తెలుపుతూవున్నాడు: నాజీనాయకులతో ఒకవిమానం ఏ కుణంలో ఐనా మాడ్రిడ్‌లో దిగవచ్చు. ఆ విమానంలో వచ్చినవారు, స్పానిష్ ప్రభుత్వాని కీవిషయం తెలిసేలోపునే, జర్మనీ రాయబారి కార్యాలయంలో చొరబడవచ్చు.

"స్పెయిన్‌కు ఆటే దూరంలో లేని ఒకదేశంనుంచి, హడావుడిగా, మూటాముల్లెకూడా లేకుండా, వచ్చే కొందరు ప్రముఖుల కోసరం మాడ్రిడ్‌లోని జర్మనీ రాయబారి కార్యాలయములో అదనపు పనుక ఏర్పాట్లు చేయబడినవట.

"హిట్లర్ చాలాకాలం స్పెయిన్‌లో వుంటాడా అన్నది, అనుమానాస్పదమైన విషయమే. ఆయన బహుశః ఆర్జెంటైనా చేరడానికి ప్రయత్నింపవచ్చు."

స్పెయిన్ రాయబారి ప్రకటన

తుదేశంలో నాజీనాయకులు శరణాలయం ఏర్పాటు చేసుకోడానికి, తమ స్వాధీనప్రభుత్వం అంగీకరిస్తుందని అనకోను అంటూ అమెరికాలోని స్పెయిను రాయబారి చెప్పినట్లు డెయిలీమెయిల్ పత్రిక న్యూయార్కు విలేఖరి వ్రాస్తున్నాడు మాస్కోరేడియో "ఫ్రాంకో ప్రభుత్వాన్ని కూలద్రోయవలసిందని, అక్షరాజ్య ఆశ్రితులకు ఆలయం ఇస్తున్నారు, మీ ప్రభుత్వంవారు" అనీ గావించిన ఆరోపణకు సమాధానంగా స్పానిష్ రాయబారి పైప్రకటనను చేసినాడట!

బెర్లిన్‌నుంచి బార్సిలోనాకు వెళ్లిన ఒక బ్రహ్మాండ విమానంలోని ప్రయాణీకుల పట్టిక మొట్లో 'హెర్ మెయిర్' అనే పేరువుందని ఒక లిస్బన్ వార్త!

సంధి సమాలోచనలు

మాస్కోలో వివిధరాజ్య ప్రతినిధుల సమావేశం

మాస్కో, సెప్టెంబరు 7: ఫిన్లాండ్ ప్రధాన మంత్రి హాంజెల్ నాయకత్వాన ఫిన్లాండ్ రాయబారవర్గంవారు నేటిమధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. రాయబారవర్గంలో మొత్తం 14 మంది వున్నారు. వీరంతా రవ్వన్ విమానాలలోనే ఇక్కడకు వచ్చారు. ఈ రాష్ట్రంతో రాయబారవర్గం నాయకుడు తీవ్రలేకండా వున్నాడని అంటున్నారు.

రుమేనియా రాయబారం

రుమేనియా సంధిసూచనలనుగురించి చర్చించడానికిగాను రష్యా, రుమేనియా, బ్రిటన్, అమెరికా ప్రతినిధుల సమావేశం త్వరలోనే బహుశః ఇవాళే, ఇక్కడ జరుగవచ్చునని అనుకుంటున్నారు.

రాయిటర్

పోలీసువారిఏర్పాటులు

బొంబాయి, సెప్టెంబరు 7: గాంధీజిన్నాగార్ల సమావేశం సందర్భాన నగరంలో అల్లరులు ప్రతికూల ప్రదర్శనాలు జరుగకుండుటకై స్థానిక పోలీసువారు, కైవ్వే అధికారులు కాంగ్రెసు నాయకులు తగు చర్యలు పట్టినట్టు గాంచుచున్నారు. గాంధీగారు ప్రయాణముచేయు బండి బొంబాయికి అవల ఒక మైలున్న స్టేషనులో నిలప

2-వ పేజీ చూడుడు

కావలెను

మా ఎం ఓ. పి. మరియు హార్డ్ నుండీలకు యేజంట్లు, కాంట్రాక్టులు కావలెను. వివరములకు:—

J. SMITH & CO.,
Barai Khali (Dacca) Bengal.

నోటీసు

హిందూ రిలిజియస్ ఎండోమెంటు బోర్డువారి నోటీసు.

కృష్ణాజిల్లా, బందరు తాలూకా, పూడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటాచలపతి స్వామి వారి దేవాలయముయొక్కయు, స్వామివారియొక్కయు, అన్ని యెండోమెంటు ఆస్తులు, మేనేజిమెంటు చేయుటకు ఆనరకీ మేనేజింగ ట్రస్టీ అపాయింటుమెంటు చేయవలసియున్నందున, ఆస్తిపరులు మర్యాద కుటుంబమునకు చెందినవారు యుక్తవయస్సు కలవారైన హిందూ మతస్తులు తమ అర్హతలు తెలుపుకొనుచూ ఈ క్రింది విలాసమునకు 15-9-44 తేదీలోగా చేరునట్లు దరఖాస్తులు పంపుకోవలెను.

ఏ. బాలకృష్ణన్,
కార్యదర్శి.

విలాసము :—
అసిస్టెంటు కమీషనర్,
హిందూ రెలిజియస్ ఎండోమెంట్సు,
యేలూరు (పశ్చిమ గోదావరి జిల్లా)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

చింతపండు సప్లయి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రాయిన్ షాపులకు 1944 సెప్టెంబరు మొదలు నవంబరు వరకు మూడుమాసములు చింతపండు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. కావలసిన మొత్తము ప్రమాణము 12,000 యింపీరియల్ మణులు. సదరు మొత్తము పై మూడుమాసములమీద మాసము 1-కి 4,000 యింపీరియల్ మణులవంతున సమానముగా డెలివరీ చేయవలెను.

3. దిగువ తెలిపిన సివిల్ జిల్లాలనుండి, ఆయాజిల్లాకు నిర్ణయించిన మొత్తమువంతున సప్లయిచేయవలెను.

సివిల్ డిస్ట్రిక్టు. ఇంపీరియల్ మణులలో కావలసిన మొత్తము

	'44 సెప్టెంబరు	అక్టోబరు	నవంబరు
నెల్లూరు	2000	2000	2000
చిత్తూరు	2000	2000	2000

4. చింతపండు క్రొత్తసీజనుదై వుండి, బాగా యెండినదిగాను, తడిగాను, గింజలులేనిదిగాను వుండవలెను. రైల్వేస్టేషనుకు, రాయపురం, బెజవాడ, బల్లార్షాకి ఎఫ్. ఓ. ఆర్. గా ఒక్కొక్క కిలో 82 పౌండులు గల యూనిటుకు అమ్మకము చన్నుచేర్చి, మూడునెలలకున్ను ఒకేరేటు తెలియపరచవలెను.

5. సప్లయిచేయబడు చింతపండు రకము మచ్చు 1 పౌనుకు తక్కువకాకుండ, టెండరు ముగింపులేదీకిలోపుగా దినువ సంతకము చేసినవారికి అందులానున పంపవలెను. టెండర్లు 1944 సెప్టెంబరు 15 తేదీ మధ్యాహ్నము 12 గంటలకు ముగింపబడును.

6. ధరావతుక్రింద రు250/-లు మద్రాసు, పార్కుటౌనులో ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ స్టోర్ అండ్ క్యాషియర్ పద్దు నెల్లించి సదరు రశీదును ప్రతి టెండరుతో జతపరిచి పంపవలెను.

7. టెండర్లు 1944 సెప్టెంబరు 16-వ తేదీ తెరవబడును. గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నిర్వహించుటకు గాను రు 1,000- లు (వెయ్యిరూపాయలు) సెక్యూరిటీడిపాజిటు చెల్లించవలెను. దీనికి వడ్డీలేదు. తక్కువ టెండరుగాని మరియేయితర టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ సంతకముచేసినవారికి లేదు. మరియు ఆవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగముమాత్రమే యిచ్చుటకు హక్కు కలదియున్నారు.

Park Town, Madras 6 9-44 } Food Controller, M. & S. M. Railway.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి.వి.రెడ్డి, ప్రొప్రయిటరు, బి.రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

స్టీమర్ మార్కు

టీ యా కు కాఫీ

టిటియందును వాసన యందును శ్రేష్ఠమయినది.

అన్నిచోట్ల దొరకును.

INDIAN TEA & COFFEE CO.,
52, BUNDER STREET.
MADRAS. G. P. S.

గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద బ॥ సప్తమి 1944 సం॥ సెప్టెం 9 శనివారం

శేషపు 12 11 లో రా 11-32 వర్జ్యం ప 3 42 ము వ తె 5-8 కు.

బ॥ అష్టమి సెప్టెంబరు 10 ఆదివారం ఆ॥ అ ప 11 10 వ్య రా 11-27 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ భాద్రపద బ॥ సప్తమి శనివారము

రాట్న సందేశం

"రాట్నం మానవజీవితానికి అన్వయించే వేదాంతసూత్రం. అహింసయొక్క జీవనాకారం. రాట్నమనగా అహింసను ఆధారంగా జేసుకొని మానవసంఘాన్ని నిర్మాణం చేయడం. అందులో ఏవిధమైన పరపీడనకుగాని అవకాశం వుండదు. భారతదేశంలో వుండే ఏడులక్షల గ్రామాలకు ఈ సందేశాన్ని వ్యాపింపజేసి, ప్రజలలో ఈ పరిజ్ఞానాన్ని కలిగించగలిగితే, యావద్భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినట్లే" అని గాంధిమహాత్ముడు అఖిల భారత చరఖాసంఘసమావేశంలో రాట్నసందేశంయొక్క ప్రాముఖ్యాన్ని, అందులో తనకున్న అకుంఠిత విశ్వాసాన్ని మరొక మారు వెల్లడించాడు. సమున్నతమైన ఈ లక్ష్యాన్ని ఆశించే గాంధిమహాత్ముడు అఖిలభారత చరఖా సంఘం, అఖిలభారత గ్రామపరిశ్రమోద్ధరణసంఘం, హిందూస్థానీ తాలిమీ సంఘం మొదలైన వివిధసంస్థలను సంస్థాపించాడు. ఈ సంస్థలను నిర్వహించేవారు కేవల వ్యాపారదృష్టితో, కొనుట, అమ్ముట మొదలైన పనులను నిపుణంగా నిర్వర్తించినచాలదని మహాత్ముని అభిప్రాయం. అట్లా అయినట్లయితే, ఖద్దరుఉద్యమం కూడా తరతమ భేదంతో తక్కిన పెట్టుబడిదారుల వ్యాపారం కిందికే దిగుతుంది. కాబట్టి, ఖద్దరు ఉద్యమంలో అంతర్గర్భితంగా వున్న పరమార్థం గ్రహించి, ప్రజల్లో తత్సంబంధి విజ్ఞానాన్ని వెదజల్లమని గాంధిమహాత్ము డాదేశిస్తున్నాడు.

ఆధునిక పాశ్చాత్య సంస్కారానికి వశంవదులైనవారికి రాట్న పరిశ్రమయొక్క నైతిక సందేశం సులభంగా బోధపడకపోవచ్చు. కాని, పాశ్చాత్యదేశంలో నేడు ప్రబలివుండే పశుబల ప్రాముఖ్యతకు ధనస్వామిక తత్వమే ప్రధాన కారణమని గ్రహించిన పాశ్చాత్య మనీషులు కొందరు లేకపోలేదు. 'వ్యక్తి' యొక్క అత్యంత ధన సంపాదనాభిలాషయే ఆర్థికనిర్మాణంయొక్క ముఖ్య సూత్రంగా కలిగినట్టి దని బ్రిటిషు ఆర్థిక శాస్త్రజ్ఞులలో అగ్రగణ్యుడైన జె. యం. కీనిస్‌గారు ధనస్వామిక తత్వాన్ని నిర్వచించాడు. ఈ నిర్వచనాన్ని బట్టి ధనస్వామిక తత్వం మానవుని యొక్క నైతిక, ఆధ్యాత్మిక శక్తుకు విరుద్ధమని తేలుతున్నది. కాని, ఈ ధనస్వామ్యపద్ధతిని వుపయోగంతో వినియోగపరచుకునేట్లయితే ఆర్థిక ప్రయోజనాలించుమున్న సిద్ధించగలవని కీనిస్‌గారి విశ్వాసం. ఐతే, స్వతస్సిద్ధంగా దోషదూషితమైన విధానం సద్వినియోగ మెన్నటికీ కాజాలదు: సన్నగిల్లుతూ వస్తూ జాలదు. పాశ్చాత్య సంఘాన్ని అనేకమైన తత్వచారులు పట్టించిన ఈ ధనస్వామిక తత్వంనుంచి భారతదేశాన్ని తప్పించవలెనన్న మహత్తర సంకల్పంతోనే గాంధిమహాత్ముడు స్వయంసమగ్రమూ, స్వయంసాహాయ్యకమునైన రాట్న సందేశాన్ని మనదేశంలో వ్యాప్తిచేశాడు. ఆసంతృప్తికిగాని, అసహనానికిగాని, పరపీడనకుగాని ఈ వుద్యమంలో తావులేదు. అందుచేత అహింసా వ్రతాచరణకు రాట్నం ముఖ్య సాధనంగా ఉపచరిస్తుంది.

రాట్నసందేశమూ, అహింసాతత్వమూ ఈ రెంటినీ సమన్వయించుకొని, ప్రజలలో వీటిని వ్యాపింపజేయగలిగితే క్షామము, పారతంత్ర్యము, సాంఘిక విద్వేషము మొదలైన వివిధ సమస్యలు కూడా క్షణంలో పరిష్కారం కాగలవని గాంధి మహాత్ముడన్న మాటలలో అతిశయోక్తి లేదు. కాని, ఈ వుద్యమావలంబకులు ఉద్యమతత్వాన్ని సంపూర్ణంగా గ్రహించలేకపోయిరని మహాత్ముడు భావిస్తున్నాడు. ఖద్దరుద్యమ నిర్వాహకులు పట్టణాలనుండి తమ దృష్టిని గ్రామసీమలకు మరలించి, గ్రామప్రజల ఆర్థిక, ఆరోగ్య, విద్యా విషయకమైన వివిధ సమస్యలను చక్కగా గ్రహించి, ఆదర్శనీయమైన తమ ప్రవర్తన ద్వారా సర్వవిధముల ప్రజలను సేవించవలెనని గాంధిజీ ఆకాంక్షిస్తున్నాడు. కేంద్రాధికారాన్ని తొలగించి, ఆయా ప్రాంతాలను స్వతంత్రంగా చేయటంవల్ల ఎక్కువ ఉత్సాహంతోనూ, నిపుణంగానూ పని నెరవేరుతుందని మహాత్ముడు సూచించాడు. గాంధిజీ ఆశయం నెరవేరవలెనంటే భారతదేశంలోని లక్షల కొలది గ్రామాల్లో ఆధునిక విషయ పరిజ్ఞానంతో, ప్రజాసేవ యందనురక్తి కలిగిన, యువతీ యువకు లసంఖ్యాకంగా బయలు దేరవలసి వుంటుంది. ఇది చెప్పినంత సులభం కాకపోవచ్చు. కాని, దీక్షతో కృషిచేసిన అసంభవం ఎన్నటికీ కాదు. గాంధి మహాత్ముని సలహాలను అఖిల భారత చరఖాసంఘసభ్యులే గాక, దేశాభిమాను లందరూ చక్కగా పర్యాలోచన చేసి, గాంధిజీ ప్రధానోద్దేశమైన ప్రజాసేవకు సంసిద్ధులు కావలెనని కోరుతున్నాము.

జపానులో బీతాహము

తిండి తిప్పలకు కరువుగండ్లు

మాస్కో, సెప్టెంబరు 6: యుద్ధకాలపు జపానునుగురించి ఒక రష్యను కండ్లారా చూచివచ్చిచెప్పిన ఈ క్రిందివార్త నేటి అమెరికను రేడియోలో విపించింది.

"యుద్ధం కుమీరానికి పన్నిహితమైతుచేశపు నడిగడ్డకే ముప్పువాటిల్లిందని జపానువారికి బాగాఅవగాహనకి వచ్చింది. తమదేశం చుట్టుపట్లఉండే ఉను సముద్ర ప్రాంతంలో నేతిమ మాకలకు ఛద్రతలేకున్నదని వారు గ్రహించారు. ప్రయాణీకులూ, పడవలనూకూడా అపాయరాత్రులూ కదువకుండా ప్రాణరక్షణ కవచాలు ధరించుకునే వుంటున్నారు. దేశంలో ప్రతివస్తువుకు కొరతగానేవున్నది. ఒక్క పదార్థమూ సరిగా దొరకడంలేదు. అసలు జీవయాత్రకే కష్టంగావున్నది. కడుపుకు తిండికొంతకడ కూడా దుర్లభంగా వున్నది. ఇక సుఖాలకు "తిండి" కొరకుచు ఎంత కష్టసాధ్యమో చెప్పనక్కరలేదు"

లండన్, సెప్టెంబరు 6: "యుద్ధజ్వాల్లో ఆరుగురు జపానువారికి వారలు చచ్చిపోయినా"నని ప్రకటిస్తూ జపానువారు చేసిన అధికారప్రకటనను నేటి జర్మన్ విదేశ వార్తాసంస్థ ఉదాహరించింది. ఈ నీవానులు ఈ మధ్యనే జరిగిన పోరాటంలో చచ్చిపోయినారనీ వారందరూ కొరోరుకుకా పాకాపాపరంలోని పైనిక ప్రాంతంలో పనిచేస్తూ వుండినవారనీ జర్మనురేడియో ప్రకటించింది.

దేశవిభజన

దేశస్వాతంత్ర్యానికే ముప్పులెస్తుంది

సివిల్ చేయినాయకుల సమష్టి విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబరు 7: "దేశాన్ని రెండు సామ్రాజ్య రాష్ట్రాలుగానో, అంతకంటె అధికంగానో విభజించవలెనన్నే సూచన ఏ దేశస్వాతంత్ర్యసంపాదనకైతే ఈ విభజన తలపెట్టబడిందో ఆదేశ స్వాతంత్ర్యానికే ముప్పుతెస్తుంది." అంటూ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పెద్దపెద్దనాయకులు చాలామంది కలిసి నేడు ఒక సమష్టి విజ్ఞప్తిని ప్రకటించారు. వారంటున్న దేమిటంటే?

"భారతదేశానికి పరాయి ప్రభుత్వపు పెత్తనం తప్పించి, నీలయినంత త్వరలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి తీరవలెనన్న కోరికలో జనుల సంతకాలు పెట్టిన మేము ఇతరుల కెవరికీ కించిత్తయినా తీసిపోము. అయినా, ఈ విషయంలో మేము గట్టిగా ఏమి అభిప్రాయపడుతున్నామంటే? దేశం ఘోత్తమూ అక్కరచూపవలసినట్టిన్ని, యావద్దేశపు ముఖ్యులాభ ప్రయోజనాలతో కూడినట్టిన్ని అనేక విషయాలను తగిన సాధ్యపద్ధతుల్లో శాంతి సత్యంగా నిర్వహింపగలిగే ఒక కేంద్రసంస్థయినా లేకుండా, ఎవరికి వారు తమతమ సాయుధదళాలు విచ్ఛలవిడిగా కలిగియుండేటట్టు కేంద్రాధికార ప్రమేయమే లేకుండా దేశాన్ని ఖండఖండాలుగా విభజిస్తే అది దేశానికి అనర్థకరంగా వుండడమే కాక అందువల్ల ముందుముందూ ఘోరమైన ఫలితాలు కూడా కలిగి తీరుతాయి. అంతేకాదు. ఏ దేశ స్వాతంత్ర్య సంపాదనకైతే ఈ విభజన సంకల్పింపబడిందో ఆ దేశ స్వాతంత్ర్యానికే అసలు ముప్పు వాటిల్లుతుంది. అటువంటి విభజన అల్పసంఖ్యాకుల సమస్యను అటు కించిత్తయినా తీర్చలేదు సరికదా ఇంకా వాటిని విశ్వరూపంగా పెరగనిస్తుంది పైగా ముస్లిములకు కూడా అది అంతగా ప్రయోజనపడేటట్టు తోచదు. ఇంతకంటే, రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ కూడా సంకీర్ణ ప్రభుత్వాలను స్థాపించడమూ, ఉన్నవాటిలో పెద్దమైనవారికే లాభప్రయోజనాలను కాపాడే సవ్యమైన రక్షణలు ఏర్పాటు చేయడమూ చాలా బాగావుంటుందని మా అభిప్రాయము. కాబట్టి, ప్రస్తుత పాకిస్థాన్ సంభాషణలకు ఉద్యుక్తులయి వున్న మన ఉభయనాయకులూ మేము కోరేదేమిటంటే—ఉన్నపరిస్థితుల నన్నిటినీ సావకాశంగా, శాంతంగా, నిష్పక్షపాతంగా పరిశీలించండి. అటుపిమ్మట యావద్వర్గాలవారి లాభప్రయోజనాలకూ భంగంకలిగించకుండా తమమైన రక్షణలు ఏర్పాటుచేయడంతోపాటు దేశ యొక్క అఖండత్వాన్నికూడా యథావిధిగా కాపాడగలిగే సవ్యమైన రాజీపరిష్కారం చేయండి. దేశ అఖండత్వ విషయం మాత్రం స్వప్నేపి ఏమరకండి దానిమాట సర్వతా చెల్లుబడికావలెనన్నా, ప్రపంచమందలి యావజ్జాతులలోనూ దానికి తగిన గౌరవాదరాలు లభించవలెనన్నా, ముందుముందు మన్నీ దాన్కి విదేశపెత్తనపుముప్పు వాటిల్లకుండా చేయవలెనన్నా ఈఖండస్వామే, ఈ ఏకత్వమే పరమావధియనే సంగతి మాత్రం మరవకండి"

ఈ ప్రకటనపత్రంలో సంతకం పెట్టిన వారిలో ముఖ్యుల పేర్లిని:

సర్ తేజబహదూర్ సప్రూ, సర్ సృపేంద్రనాథ్ సర్కార్, సర్ పి యస్. శివస్వామిఅయ్యర్, వి. డి. సావర్కారు, బైటానరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రి, గౌ॥ సర్ జ్వాలాప్రసాద శ్రీవాస్తవ, గౌ॥ డా॥ యస్. పి. ఖేర్, సర్ హరీసింగ్ గౌర్, ఫెయిత్ బి. త్యాబ్జీ, డా॥ శ్యాంసుందరప్రసాదముఖర్జీ, యస్. సి. కేల్కారు, డా॥ పి. వి. రాజమన్నార్, సర్ సుల్తాన్ అహ్మద్, యస్. అరంజేల్, టి. ఆర్. వెంకటరామశాస్త్రి, జమ్నాదాస్ యం. మెహతా, సర్ రఘునాథ్ పరంజపే, యస్. బి. లింజే, సర్ సి. రామలింగారెడ్డి, డా. కె. ఎ. హామీద్, వి. యస్. కోజుత్, సి. వాకాటి బసవయ్య, కె. సి. బ్రహ్మ, రాజా రామేశ్వరదయాల్ సేఠ్, యస్. సి. ఘటర్జీ, యల్. బి. భోపత్కార్, లాలాబుర్రూర్ కుర్వాన్, సర్ బిజన్ సింగ్ సంధా పర్కాష్, లాలాసిజలాల్, డాక్టరు కె. యస్. బహోజని, జె. యస్. కరందీకర్, ప్రొఫెసర్ వి. కె. జోగ్, పండిత రాజనారాయణజీ.

[యిదివ వాదనకడు సర్ చిమన్‌లాల్ సెతల్వాడుగారు మూడాకాని విధి ప్రముఖుల సంతకములు తీసికొనారు. కాంగ్రెసుపక్షమునకు చేరినవారిలో ఒక శ్రీ వి. జెకుఖ్ గారు మాత్రమే ఇందులో సంతకం చేసియున్నారు. పండిత హృదయనాథ్ కుంజ్రూగారు అలహాబాదులో మితవాదనాయకుడు. పి యస్. సప్రూగారు సంతకముచేయ నిరాకరించినట్లు తెలియుచున్నది.]

యుగస్లావియాలో మిత్రవిజృంభణ

రష్యను సేనలు టిటో సేనలతో కలిసినవి

రోము, సెప్టెంబరు 7: మిత్రరాజ్యముల అన్నిరకముల సైన్యములను మార్షలు టిటోసైనికులతో కలిసి యుగస్లావియాలో కలుష్టిగా పోరాట సూరంభించినదని ఇక్కడ అధికారరీత్యా ప్రకటింపబడినది. రష్యను సేనలు, మార్షలు టిటోసేనలు కలిసికొనిన దని కైరో రేడియో ప్రకటించినది. "మనసైన్యము తూర్పున ఎట్టిసైన్యముతోనూ, పడమట కి, 9 సైన్యములతోనూ, కలిసి పోరాడుచున్నది. గత ఆరు రోజులుగా జర్మనుల రవాణా సౌకర్యములను మనసైనికులు చెడగొట్టిరి." అను మార్షలు టిటో ప్రకటనను యుగస్లావియా రేడియో ప్రకటించినది. మిత్రరాజ్యముల ఈ సమష్టి కృంఖణ ఆరంభమై వారమైనదని రాయిటర్ విలేఖరి తెలుపుచున్నాడు. టిటోసేనలు జర్మను రవాణా సౌకర్యములను అనేకచోట్ల తెగగొట్టినవి. బల్గేరియా నిషిలలో ముఖ్యమైన రవాణా కేంద్రములను విమానదళములు దుమ్మెత్తి పోశవేసినవి. డానెబ్లేషియాను కోస్తాన జర్మనులకు సరకులు మోసికొనిపోవుచూ తీరదశలోనుచున్న జర్మను పడవలను మిత్రవాకాబలములు బాగా దెబ్బలు తీసినవి.

రాయిటర్

జర్మనీతో బల్గేరియా తెగతెంపులు

లండన్, సెప్టెంబరు 7: బల్గేరియా జర్మనీపై యుద్ధముప్రకటించినట్లు విదేశరాజ్యాలకు ప్రముఖు డొకడు చెప్పినట్లు జర్మను విదేశ వార్తాసంఘము ప్రకటించుచున్నది. యుద్ధము ప్రకటించలేదనియూ, సంబంధములు తెంచుకొనినదనియు, ఇదే వార్తా సంస్థ తరువాత ప్రకటించుచున్నది.

"సామ్రాజ్య ముండుటమో ఊడుటమో?"

తన దేశీయులకు జపాను ప్రధాని హెచ్చరిక

న్యూయార్కు, సెప్టెంబరు 7: మిత్రసైన్యములు జపానుగడ్డపైదిగే పరిస్థితిని ఎదుర్కొనుటకు సిద్ధముగ నుండవలెనని, "సామ్రాజ్యము ఉండటమో, ఊడటమో అన్న సమస్యస్థితిలో జపాను పడ్డది" అని ఈ మధ్యనే పదవిని క్రొత్తగా జపాను ప్రధాన మంత్రి జనరల్ కిసో అన్నట్లు ఇక్కడి రేడియోలో వినవచ్చినది. జపాను పొగ్లమంటులో ప్రథమ పర్యాయం ఉపన్యసిస్తూ అయన ఈసంగతి చెప్పాడు.

ఈస్టు ఇండీసుకు స్వాతంత్ర్యమిచ్చు ఉద్దేశం

ఈ ఉపన్యాసములోని ఈస్టు ఇండీసుకి స్వాతంత్ర్యమిచ్చి వారికి "శాంతి భాగ్యములను కలుగజేసే" ఉద్దేశము ప్రభుత్వమునకు కలదని చెప్పినట్లు జపానువార్తాసంఘము ప్రకటించినది. బ్రిటిషు అమెరికను సైన్యములను దబ్బతీయడానికి 10 మిలియనుల జపానుసైనికులు నిలచియుంచుకున్నారు. మనదినానవశమును హెచ్చింపి, మనశక్తిని ఇరుమడింపజేసికొనుటయే ప్రస్తుతము మనము చేయవలసిన పని అనిరి.

జపాను సౌకాబలమును గురించి మెచ్చుకుంటూ, సౌకామంత్రి అడ్మిరల్ యోనాయి ఇట్లనెను. "శత్రువుకు నష్టము కలిగించినప్పటికీ, మనకు కలిగిన నష్టములను తక్కువ చేయరాదు. న్యూగినియాలో విమాన కేంద్రము లుండుటచేత మనవిమాన విమానదాడులు రావచ్చు. ఈ సంవత్సరం మధ్యవరకూ, జపానుకు పరిస్థితులు అనుకూలంగా లేవు, ముందు కూడా ఇంకా చెడక అడుగు వేయవలసినస్థితి రావచ్చు." జాతిఅంతా తన యావన్నష్టములనుకూడ కట్టుకొని ప్రజాబలపుకూడున్న శత్రు దాడిని అరికట్టి విజయసాధనకు పాటుపడవలెనని జపానుచక్రవర్తి తనప్రజకు సందేశ మిచ్చినట్లు జపాను వార్తాసంఘము చెప్పుచున్నది.

రాయిటర్

జర్మనీ ఆక్రమణ

చిన్నరాజ్యాల దోపిడి

లండను, సెప్టెంబరు 6: జర్మనీ ఆధీనమునుండి విముక్తిచేయబడిన ఐరోపాలోని చిన్న రాజ్యాలు జర్మనీ ఆక్రమణ విషయంలో తమకుకూడ కొంత సంబంధముండవలెనని ఆశించుచున్నవి. ఏ రాజ్యము యింతవరకు విస్పష్టంగా ఈ భావాన్ని కోరికరూపంగ ప్రకటించలేదు గాని చిన్న రాజ్యాల మధ్య ఈవిషయమై సంప్రదింపులు జరుగుచున్నట్లు తెలియుచున్నది ప్రస్తుతము అమెరికా రష్యాలు ఈ కోరికను యేవిధంగ ఆదరించునో తెలియకున్నది.

(ఇండియను ప్రెస్ న్యూసు)

బొంబాయిలో గాంధి-జిన్నాల సమావేశము

1 వ పేజీ తరువాయి

బడును అన్నట్టనుండి గాంధిగారు మోటారులో ఓర్లాభిసనమునకు వెళ్లెదరు.

పోలీసు రక్షణమరు ఉత్తరువు

9 వ తేదీమొదలు ఒక వారం దినముల వరకు ప్రత్యేక ప్రాంతాలలో జనసమ్మర్దాన్ని తగ్గించుటకై బొంబాయి పోలీసు కమిషనరుగారు ఒక ఉత్తరవును ప్రకటించిరి. ఈ ప్రత్యేక ప్రాంతాలలో నివాసములుగలవారు అవసరమైన పనులుగలవారు తప్ప ఇతరులు ఈవారంరోజులు ఈ ప్రాంతాలలోనికి ప్రవేశింపకూడదనియు, ఇందులకు విరుద్ధంగ ప్రవర్తించువారు అరెస్టు చేయబడి అడుగెలలక్షు జరిమానాలకు పాత్రులయ్యెదరనియు ఈ ఉత్తరవు నందున్నది ఈ వారము దినములు ఈ ప్రాంతాలలో వ్యక్తులుగాని గుంపులుగాని నినాదాలు గావింపకూడదనియు, బహిరంగంగా సభలు పెట్టకూడదనియు, పతకములు పోస్టర్లు ప్రదర్శింపకూడ దనియు ఈ ఉత్తరవు విధించుచున్నది.

బెంగాలు విద్యార్థులతో గాంధి సంభాషణ

వార్ధా, సెప్టెంబరు 7: అఖిల భారత హిందూ ఛేదనేమను కార్యదర్శి హరిప్రసన్నమిశ్రగారు నేటిదినం మహాత్ముని సందర్శించి జిన్నా-గాంధి సమావేశానికి విద్యార్థులెదురుప్రతికూలంగ వున్నది తెలిపిరి. ఇట్టి పరిష్కారమునకు గాంధిగారు అంగీకరింపకూడదని విద్యార్థులు కోరిరి. "నేను ఇంతవరకు హిందువులకు ఎట్టిమేలు చేయలేదా? అని గాంధిగారు ప్రశ్నించిరి. దీనికి బదులుగ 'కమ్యూనలు అవార్డు ఫలితంగ బెంగాలులో జరుగుచున్న అన్యాయాలకు మీరుబాధ్యతఅంగీకరించుచున్నారా?' అని ప్రశ్నించెను.' "నేనెట్లు బాధ్యతవహింపగలను "అని గాంధిగారు చెప్పి బెంగాలువారి అభిప్రాయములను తెలిసికొనకుండ తొందరపెట్టి నిర్ణయము గావించుకొననియు, ఏపక్షముయొక్క హక్కులను తాను మరచననియు గాంధిగారు విద్యార్థి నాయకునకు వాగ్దానమొంగెను.

గాంధిమహాత్ముడు ఇట్టి వాగ్దానము ఇచ్చినను కుటీరము దుటపికెటింగు జరుపుటను విద్యార్థులు మానలేదు. అందుపై గాంధిగారు విద్యార్థుల నుద్దేశించి ఇట్లు చెప్పిరి:—మీరు ఈవిధంగ నన్ను ఆధ్యంతరం పెట్టితే నేను అరెస్టుఅయినానని సంభాషణలు వాయిదా వేయవలెనని కోరుచు నేను జిన్నాగారికి తంతివార్త పంపవలసియుండును.

'లండన్ టైమ్సు' వ్యాఖ్య

లండన్, సెప్టెంబరు 8: రేపు జరగబోతున్న గాంధీ-జిన్నా సమావేశాన్ని గురించి వ్రాస్తూ 'లండన్ టైమ్సు' పత్రిక ఇలా వ్రాసింది:

"రాజ్యాంగవిషయాల్లో ప్రావీణ్యగల ఈ యిద్దరు నాయకులున్న ఉచితమైన రాజ్యాంగసౌష్ఠవం ప్రవేశపెట్టే ప్రస్తుత ప్రతిష్టంభనకు ఏదో ఒక నివారణోపాయం తప్పక మూడగలదనతారు.

ఇద్దరు కూడా, ఇదివరలో, నేటి పరిస్థితుల్లో ధైర్య సాహసాలు ప్రదర్శించి మార్పులో వలసిన అభిప్రాయాలకు లోబడియుండినవారే; ఇద్దరూ తమ అనుచరులకు తాము గీసిన రాజకీయ ప్రణాళికల గీతలలో అడుగులు తడబడకుండా సులభంగా నడిపించనప్పుడు అనుకొన్నవారే

ఇప్పు డిద్దరూకూడా చిక్కుల్లోపడ్డారు. ఎలా రాజీపడడమా అని వారికి యోచనపట్టుకుంది. ఇద్దరినీకూడా వారివారి పర్గాలవారే వెడామడా విమర్శిస్తూ తాపుతున్నారు. అయితే, వీరు ఆమాత్రం ధైర్యం లేనివారేమీ కారు. ఈ ధైర్యానికి తోడు దూరదృష్టి, సమ్యగ్దృష్టికూడా ప్రదర్శింపగలిగితే తమ ఉమ్మడి దేశానికి అమూల్యమైన సేవచేసినవారౌతారు.

అయితే, బొంబాయి సంభాషణల్లో కాంగ్రెసు, లీగులు రెండుమాత్రమే పాల్గొనడంవల్లకు తప్పగా కనబడుతున్నది. యావద్వర్గాలవారి లాభప్రయోజనాలనూ గమనిస్తేనే కాని గాంధీ జిన్నాల మధ్య జరిగే పరిష్కారం, వారి అనుచరులకు ఎంత తృప్తికరంగా వుండినా, దేశంలో రాజకీయాభ్యుదయానికి ఎంతమాత్రమూ తోడ్పడదు. నిన్నటిరోజుల్లో అప్పుడే కలవరం బయలుదేరింది మాగతి చూడకుండానే వారిలో వారికే పరిష్కారమా అని నిన్నటిరోజులవారు భయపడ్డారు. ఇతర సంస్థానాల సమస్య మరియొకటి కూడా అట్లానే ఉన్నది.

తాము మిగిలిన లీగులకి ప్రతినిధులం కామనీ, రాజకీయాభ్యుదయానికి తమవంతు తాము చెల్లించవలసినదనికి తాము పనుచేయడం లేదనీ సంస్థానాధీశ్వరులు తమ నాయకుడైన జిన్నాకు మహాజాగ్రత్తగా వ్రాయకుండా ఈ ముమ్మడే పలికించారు.

నిజంగా, బొంబాయి సంభాషణల ఫలితం వారు చూపించినట్టి దృష్టిదైన్యమీద ఆధారపడివుంటుంది. కాంగ్రెసు లీగులు రెండికీ మాత్రమే ప్రాధాన్యమిచ్చి, తమలో తాముమాత్రమే మాటుపుణాలుగా తాత్కాలిక ప్రభుత్వంలో అధికారం కోసం వ్యవహరించేటట్టయితే బొంబాయి సంభాషణలు తప్పక్కుండా విఫలమయిపోతాయి. వావెల్ ప్రభువు చెప్పినట్లు అటువంటి ప్రభుత్వంలో భారతీయనాయకుల జనప్రసక్తమైన సహకారానికి ప్రాతిపదిక యేమిటంటే, క్రొత్త రాజ్యాంగచట్ట నిర్మాణంలో అవలంబించగలిగిన పద్ధతులనుగూర్చి వివిధవర్గాలవారికి నిర్ధారణంలో ఒక పరిష్కారం కుదరడమే.

గాంధి జిన్నా ఒకటిబడిక వార్త నిరాధారమైనది

వార్ధాగంజ్, సెప్టెంబరు 7: గాంధి జిన్నాగారు ఇదివరకే ఒక ఒడంబడిక గావించుకొని సంతకములు చేసిరనియు బొంబాయిలో కేవలము లాంఛనంగ సంభాషణలు జరుగునియు ఇటీవల ఒకఢిల్లీ పత్రికలో ప్రకటింపబడినవార్త కేవలము నిరాధారమైనదని గాంధిగారి కార్యదర్శి ప్యారేలాలుగారు ఖండించారు.

టిడ్డింరోడున శత్రుసేన తారసిల్లినది

బర్మాలో మిత్రసేన సంరంభం

ఢిల్లీ, సెప్టెంబరు 7: ఆగ్నేయ ఆసియా కమాండ్ ప్రకటన ఈవిధంగా వెబుతోంది: శత్రు ప్రతిఘటనను స్వల్పంగా యెదుర్కొంటూ 14 వ సేన టిడ్డింరోడ్డున 4 మైళ్లు దూరం పోయింది. అక్కడ పెద్ద శత్రుసేన ఒకటి తారసిల్లింది. చిండ్విన్ రంగంలో శత్రు అన్వేషణ జాగరూకతోంది. 150 మంది శత్రుసైనికులు మరణించారు. ఎన్నో శకటాలను విడిచిపోయారు ఉత్తర బర్మాలో గస్తీవ్యవహారాలకు సాగుతున్నాయి. ఆరఖాన్, కలడాన్ రంగాల్లో శత్రుస్థావరాలపై మిత్ర విమానాలు బాంబులు వేసి వచ్చినవి.

ఇండియాను వదలుకొన ఇంగ్లాండుకు ఇష్టంలేదు

కాని భారతసమస్య ప్రపంచ సమస్య

అమెరికా ప్రముఖుని విమర్శ

న్యూయార్కు, సెప్టెంబరు 7: న్యూయార్కులోని 'అమెరికనుపత్రికలో' కారలు వాన్ లీగాండు అను ప్రఖ్యాత పత్రికా రచయిత 'భారత స్వాతంత్ర్యము' అను శీర్షికను ఈక్రిందివ్యాసమును ప్రకటించిరి:

